ప్రజాశక్తి

ఆదివారం 7 జులై 2024 8 పేజీలు





శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

నేడు 'జక్కా వెంకయ్య భవన్' ప్రారంభం

హాజరుకానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక 17వ డివిజన్ పరిధిలోని అపోలో వైద్యశాల సెంటర్‌లో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, మాజీ శాసనసభ్యులు జక్కా వెంకయ్య పేరుతో నిర్మించిన సిపిఎం కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆ డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శి కట్టా సతీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ముత్తుకూరు గేట్ సెంటర్ నుంచి సిపిఎం, డివైఎఫ్ఐ,అనుబంధ సంస్థల భారీ ప్రదర్శన ఉంటుం దన్నారు. అనంతరం వెంకయ్య భవన్ ప్రారోంభోత్సవం ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. నగర, రూరల్ ప్రాంతాలకు చెందిన సిపిఎం శ్రేణులు, అనుబంధ సంస్థల సభ్యులు, మేదావులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



ప్రారంబోత్సవానికి సిద్ధంగా ఉన్న జక్కా వెంకయ్య భవన్

క్యూ ఆర్ కోడ్‌తో విద్యుత్ బిల్లుల చెల్లింపులు

ప్రజాశక్తి -నెల్లూరు

క్యూ ఆర్ కోడ్‌తో విద్యుత్ బిల్లుల చెల్లింపులు మరింత సులభం చేశామని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులు ఇప్పటివరకు ఆన్‌లైన్ చెల్లింపు సేవలను ఉపయోగించుకుని ఇంటి నుంచే విద్యుత్ బిల్లు చెల్లిస్తు న్నారన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేమెంట్ యాప్ లతో కరెంట్ బిల్లు చెల్లింపులను నిషేధిస్తూ నిర్ణయం తీసుకుందని తెలిపారు. వినియోగదారుల సౌలభ్యం కోసం దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఎపిఎస్‌పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారులకు సులభంగా విద్యుత్ బిల్లులు చెల్లించుటకు క్యూఆర్ కోడ్ ను తీసుకురావడం జరిగిందన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

హాస్పిటల్ పనులు పరిశీలన

ప్రజాశక్తి -నెల్లూరు

నగరంలోని పాత మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా నిర్మిస్తున్న ఘోష హాస్పిటల్ పనులను సిపిఐ నాయకుల పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు అధికారంలో ఉన్న టిడిపి సామాన్య మధ్యతరగతి కుటుంబీకుల కోసం గోషా మెటర్నిటీ హాస్పిటల్ ని నిర్మించాలని అప్పటి మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న నారాయణ శంకుస్థాపన చేశారన్నారు. ఎన్నికలు రావడం టిడిపి ఓడిపోయిన తర్వాత గడిచిన ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో గోషా హాస్పిటల్ పూర్తి చేయలేక పోయారన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో కూడా గోషా హాస్పిటల్ ని పూర్తి చేయకపోవడం చాలా సిగ్గు చేటుగా భావిస్తున్నామన్నారు. ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షానవాజ్, సర్తాజ్, లతీఫ్ అహ్మద్, రియాజ్, అశోక్, వెంకటేశ్వర్లు, బాబు, గౌస్ బాషా, పముజుల వెంకటేశ్వర్లు ఉన్నారు.



'మాలకొండ'లో భక్తుల సందడి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండలో ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో యాత్రికుల సందడి నెలకొంది. శనివారం భక్తుల నుంచి వివిధ రూపాల ద్వారా రూ, 881984 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కెబి శ్రీనివాసరావు తెలిపారు. ప్రత్యేక దర్శనం ద్వారా 2127 మంది భక్తులు దర్శిం చుకున్నారు. లడ్డూ, ప్రసాదం ద్వారా 2,12700 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు.ఆలయ అర్చకులు గౌరి శంకర్, నసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి -నెల్లూరు

ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలోని పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యుల సమన్వయంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు కషి చేస్తామని మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శనివారం చింతారెడ్డిపాలెంలోని మంత్రి నారాయణ క్యాంప్ కార్యాలయంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలోని ఎంఎల్‌ఎల్లు, కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ తో మంత్రులు సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ఎంఎల్‌ఎలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ, పాశం సునీల్ కుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, కావ్య కష్ణారెడ్డి హాజర య్యారు.

ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లా డుతూ జిల్లా అభివద్ధికి మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌ఎలు అందరూ సమన్వయంతో కషి చేస్తామన్నారు.



మాట్లాడుతున్న మంత్రులు ఆనం, నారాయణ

నియోజ కవర్గాల్లోని సమస్యలపై ఎంఎల్ ఎలతో చర్చించి, చేపట్టాల్సిన అభివద్ధి కార్యక్రమాలపై ఒక అవగాహనకు వచ్చా మన్నారు. జిల్లాకు రావాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు ని ఆహ్వానించామని, త్వరలో సోమశిల జలాశయంలో చేపట్టాల్సిన క్రస్ట్ గేట్ల మరమ్మత్తులు, ఆప్రాన్, రక్షణగోడ మొదలైన అభివద్ధి పనులను మంత్రి దష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. నెల్లూరు జిల్లా సర్వతోముఖాభివద్దే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించేందుకు కషి చేస్తామన్నారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ, పాశం సునీల్ కుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, కావ్య కష్ణారెడ్డి ఉన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

మంత్రులు 'ఆనం' నారాయణ

ప్రజాశక్తి -నెల్లూరు

ఆత్మకూరు మున్సిపాలిటీలో వివిధ దశల్లో నిలిచి పోయిన అభివద్ధి పనులపై వారం రోజుల్లో నివేదిక అం దించాలని మంత్రులు ఆనం రామ నారాయణరెడ్డి, పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. నగరంలోని చింతారెడ్డిపాలెంలో గల మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు ఆర్టీవో మధులత, కమిషనర్ ఫజీజుల్లా, మున్సి పాలిటీ అధికారులతో మంత్రులు సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఆత్మకూరు మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలు, పెండింగ్ పనులు, నూతనంగా నిర్మించిన బస్టాండ్ లో ఖాళీగా ఉన్న గదుల వివరాలు, బస్టాండ్ నిర్మాణానికి అనుమతులు, నుడా నిధుల వినియోగం, తాగునీటి సరఫరా మొదలైన అంశాలపై అధి కారులతో మంత్రులు చర్చించారు. అన ంతరం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆత్మ కూరులో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు పంపింగ్ సిస్టం, డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్, ఆరో ప్లాంట్లలో చేపట్టాల్సిన పనులపై మంత్రి నారాయణ దష్టికి తీసుకెళ్లామని, వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశిం చినట్లు చెప్పారు. ఆత్మకూరు మున్సి పాలిటీలో ఆర్డీవో కార్యాలయం, ఆర్ అండ్ బి అతిథి గహం, పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ కళాశాల మొదలైన పెండింగ్లో ఉన్న అభివద్ధి పనులు వివరాలను కూడా సిద్ధం చేయాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు

రేబిస్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - లింగసముద్రం

శునకాల ద్వారా వ్యాపించే రాబిష్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్య అధికారి డాక్టర్ ఆర్ సౌమ్య, వీరరాఘవనికోట పశు వైద్యాధికారి డాక్టర్ వై.శ్రీకాంత్ అన్నారు. శనివారం రెండు చోట్ల పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేశారు. జూనోటిక్ వ్యాధుల ప్రమాదంపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూలై 6న ప్రపంచ జూనోసెస్ రోజు నిర్వహిస్తార. వివిధ రకాల వైరస్‌ల వల్ల సంక్రమిస్తోన్న వ్యాధులను ఆంగ్లంలో జూనా టిక్‌డిసీసెస్ లేదా జూనోసెస్'అని అంటారు అని ఆయన వివరించారు. పెంపుడు కుక్కల యజ మానులకు జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులలో ముఖ్యమైన రేబిస్ వ్యాధి పట్ల అవగాహ కల్పించడం జరిగినది. ప్రతి సంవత్సరం విధిగా పెం పుడు కుక్కలకు యాం టీ రేబిస్ టీకా టీకాలు ఇప్పిం చాల్సి ందిగా సూచించారు. మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య, లింగ సముద్రం గ్రామ టిడిపి అధ్యక్షులు గాలికి ప్రసాద్, పశుగణ సహా యకులు సిహెచ్ మహేంద్ర, మొగిలి చర్ల జేవివో రమణమ్మ,పశు సంవర్ధక సహా యకులు ప్రవీణ్, సన్నీ,చౌడయ్య, వాణి, వినోద్ కుమార్, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కుక్కలకు టీకా వేస్తున్న డాక్టర్ సౌమ్య



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిడిఒ

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - లింగసముద్రం : సచివాల యానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు పనులను త్వరితగతి పూర్తి చేసేందుకు అందుబాటులో ఉండాలని ఎంపిడిఒ కట్టా శ్రీనివాసులు శనివారం పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాల యంలో మండలంలోని డిజిటల్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల్లో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, పనుల్లో పెండింగ్ లేకుండా పూర్తి చేసు కోవాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండా లని చెప్పారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయన్నారు.

తాగునీటి ట్యాంకుల మరమ్మతులకు చర్యలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పురపాలక సంఘం పరిధిలోని ఎస్ ఎస్ ట్యాంక్ ఫిల్టర్ బెడ్డ్ మరమ్మత్తులు కారణంగా పట్టణంలో సరఫరా అవుతున్న నీటి వినియోగదారులు 8వ తేదీ నుంచి నీటి సరఫరా లో జరుగు అంతరాయాన్ని అర్థం చేసుకొని సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కెవి కష్ణారెడ్డి ఒక ప్రక టనలో తెలిపారు. మరమ్మత్తులు పూర్తయ్యేందుకు దాదాపు పది రోజుల సమయం పడు తుందన్నారు.

వైఎస్ఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :మండలంలోని దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి కార్యక్రమాలను మండలంలో ఉదయం 9.00గంటలకు ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని వైసిపి మండల అధ్యక్షులు పరిటాల వీరాస్వామి తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.



సహకార సంఘాల బలోపేతానికి చేయూత

ప్రజాశక్తి-గుడ్లూరు

సహకార సంఘాలు అభివద్ధి చెందడానికి ప్రభుత్వం చేయూతనివ్వాలని సహకార సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా గుడ్లూరులో ఎంపిడిఒ వై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రధాన రహ దారుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా సహకార సంఘం యూనియన్ నాయకులు మాట్లాడుతూ సార్ సహకార సంఘాలకి నిధులు కేటాయించి అభివద్ధి చెందటానికి దోహదం చేయాలని వారు కోరారుఎంపిడిఒ తోటి సహకార సంఘం సభ్యులు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతినిత్యం ప్రజాపక్షం..అదే మా లక్ష్యం

-జక్కా వెంకయ్య చూపిన బాటలోనే పయనిస్తాం



రక్తదానం చేస్తున్న దృశ్యంఫైల్ ఫొటో

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రతి నిత్యం ప్రజాపక్షం అదే మాలక్ష్యమని సిపిఎం 17వ డివిజన్ శాఖా కార్యదర్శి కట్టా సతీష్ తెలిపారు. స్థానిక 17వ డివిజన్ ప్రాంతంలోని అపోలో వైద్యశాల సెంటర్ సమీపంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, మాజీ శాసనసభ్యులు జక్కా వెంకయ్య పేరుతో ఏర్పాటు చేసిన సిపిఎం కార్యాలయం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ స్థానిక సమస్యలపై పోరాటం, సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అపోలో వైద్యశాల సమీపంలోని ప్రభుత్వ భూమిని నివాసాలు లేని 30 నిరుపేద కుటుంబాలకు పంపిణీ సిపిఎం ఆధ్వర్యంలో చేశామన్నారు. 2011 వ సంవత్సరం కృష్ణపట్నం పోర్టు నుంచి భారీ వాహనాల్లో ఐరన్ ఓర్ తరలించే క్రమంలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది మృత్యువాత పడ్డారు. ఈ దారుణాన్ని అడ్డుకునేందుకు 17వ డివిజన్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించి ఐరన్ ఓర్ వాహాలను దారి మళ్లించడంలో కీలక భూమిక పోషించామని తెలిపారు. అదే విధంగా రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడిన కుటుంబాలకు నష్ట పరిహారం ప్రభుత్వం అందజేసే విధంగా ఉద్యమాలు నిర్వహించామని తెలిపారు. చిట్టేటి రమణారెడ్డి కాలనీలో నిరుపేదల ఇళ్లు అగ్నికి ఆహుతై అనేక కుటుంబాలు రోడ్డుమీద ఉంటే వారిని ఆదరించి బియ్యం, దుస్తులు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడంతోపాటు, భోజన వసతి సైతం కల్పించామని తెలిపారు. గడిచిన రెండు సంవత్సరాలుగా గుడ్ మార్నింగ్ సిపిఎం అన్న పేరుతో ప్రతి నిత్యమూ ఉదయాన్నే ప్రజలను నేరుగా కలిసి , స్థానిక సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా పోరాటాలు, ఉద్యమాలకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలన్ని మరింత విస్తృతంగా నిర్వహించేందుకు 'జక్కా వెంకయ్య భవన్' పనిచేస్తుందని పేర్కొన్నారు.





మాట్లాడుతున్న బిటిఎ నాయకులు

అసభ్య పదజాలంతో దూషించిన వ్యక్తిని శిక్షించాలి

ప్రజాశక్తి-కందుకూరు

నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం 'కోరుమానిపల్లె'లోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయున్ని అసభ్య పదజాలంతో దూషించిన రేషన్ డీలర్‌ను కఠినంగా శిక్షించాలని బహుజన్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కల్లగుంట మోహన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ్యత్వ నమోదులో భాగంగా కందుకూరు మండలం పాలూరు ఎంపియుపి పాఠశాలకు వచ్చిన సందర్భంగా మాట్లాడుతూ ఎంఇఒ అనుమతిలేకుండా రేషన్ బియ్యాన్ని పాఠశాల గదుల్లో పెట్టొద్దన్న ఉపాధ్యాయుడిపై నోటికి వచ్చినట్లు తిట్టడంతో టీచర్ కన్నీళ్లు పెట్టుకున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోందన్నారు. సంఘటన జరిగి ఆరు రోజులవుతున్న బాధిత ఉపాధ్యాయుడికి రక్షణ ఇవ్వకుండా చోద్యం చూస్తున్న అధికారులను తక్షణం సస్పెండ్ చేయాలన్నారు. ఓవైపు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఉద్యోగులను, ఉపాధ్యాయులను గౌరవించాలని నేతలను హెచ్చరిం చినప్పటికీ ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ఉపాధ్యాయుడి అనుమతి లేకుండా తరగతి గదిలోకి అక్రమంగా ప్రవేశించి విధులకు ఆటంకం కల్గించి భయభ్రాంతులకు గురిచేసిన డీలర్ పై కేసు నమోదు చేయాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం రాజకీయ నాయకులను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు.

శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలు

ప్రజాశక్తి-దగదర్తి :శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలు మార్చాలని ఆ ప్రాంతవాసులు కోరు తున్నారు. చిన్నపాటి గాలివాన వచ్చినా స్తంభాలు విరిగి పడిపోతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి పంట పొలాల్లో స్తంభాలు విరిగిపోవడం కరెంటు లేక చాలా ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇకనైనా స్తంభాలకు మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అధ్వానంగా రోడ్లు

ప్రజాశక్తి-నెల్లూరు:నెల్లూరు పట్టంలోని వెంకటేశ్వరపురం బైపాస్ రోడ్డు అధ్వానంగా ఉంది. గుంతలమయంగా రోడ్లు ఉండడ ంతో ద్విచక్రవాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఆర్ఎంపి అసోసియేషన్ భవనం స్థాపనకు కృషి

ప్రజాశక్తి-కోవూరు

జిల్లా కేంద్రంలో ఆర్ఎంపి అసోసియేషన్ కోసం ప్రత్యేకంగా ఓ భవనం నిర్మించేందుకు తన వంతుగా కృషి చేస్తామని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేష న్ సభ్యులు కేఎస్ రెడ్డి తెలిపారు. నెల్లూరు మాగుంటలేఅవుటు ప్రాంతంలో గల ఆయన నివాసంలో ఆర్ఎంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శిలు రవీంద్రబాబు, రోజారాణిలు శనివారం ఆయనకు శాలువతో ఘనంగా సత్కరించారు. జిల్లాలో సుమారు 1200 మంది ఆర్ఎంపి(గ్రామీణ వైద్యసహాయకులు) లు ఉన్నారని, వారంతా సభలు, సమావేశాలు పెట్టుకొనేందుకు ఓ కార్యాలయం భ వనం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆ అసోసియేషన్ అధ క్షులు రవీంద్రబాబు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసేవలు అందించడం వల్ల సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తున్నారని ఆర్ఎంపిలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ వైద్య సహాయకులను తాను ఎల్ల డు అందుబాటులో ఉండి తగిన సహాయ సహకారాలను అందిస్తుంటామన్నారు. దీంతో ఆర్ఎంపిలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గౌస్‌బాషా, తదితరులున్నారు.



సన్మానిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

జిఒనెం.117ను రద్దు చేయాలి

ప్రజాశక్తి-కోవూరు

ప్రభుత్వ పాఠశాలలోనే ఉపాధ్యాయులను కలిసి ప్రభుత్వ నమోదు కార్యక్రమం శనివారం చేపట్టడం జరిగిందని జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి చలపతి పేర్కొన్నారు. మండలంలోని రాచర్లపాడు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి అడ్డుగా ఉన్న జిఒ 117ను రద్దుచేసి ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే వర్తింపు చేయాలని కోరారు. తల్లికి వందనం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే వర్తింపజేయాలన్నారు.

పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో .జిల్లా ప్రధాన కార్యదర్శి జివి చలపతి శర్మ, .జిల్లా కార్యదర్శి . షేక్ ఖాజావలి, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు .సిహెచ్ మాలకొండయ్య, .పి తిరుపాలు, .కుటుంబ సంక్షేమ బాధ్యులు . షేక్ జమీర్ అహ్మద్, .సీనియర్ నాయకులు .సిహెచ్ శ్రీహరి, .అధ్యక్షులు . షేక్ గౌస్ బాషా, .ఉపాధ్యక్షులు .కీర్తన, ఆర్ శైలజ, జిల్లా కౌన్సిలర్ .గుంజి నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

పించను దారుల్లో సంబరాలు

వీక్షణం

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల సమయంలో టిడిపి మేనిఫెస్టోలో ప్రజలకు చేసిన హామీల్లో భాగంగా పెన్షన్ పెంపుదలకు సంబంధించి జిఒపై నూతన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సంతకం చేయడంతోపాటు హామీ ప్రకారం రూ.7 వేలు పంపిణీ చేయించారు. టిడిపి ప్రభుత్వం ప్రకటించిన విధంగా పెంచిన పెన్షన్ పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ముఖ్యంగా అవ్వా తాతల ఆనందానికి అడ్డు లేకుండా పోయింది. అంతే కాకుండా గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఉచిత ఇసుక విధానం తిరిగి ప్రారంభించడమే కాకుండా ఆ విధానాన్ని 8వ తేది నుంచి అమలు చేయాలని అధికారులకు సూచనలు చేస్తూ దీనికి సంబందించిన జివోపై సిఎం సంతకాలు చేశారు. ఇవన్నీ ఇలా ఉంటే నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపించే దిశగా టిడిపి ప్రభుత్వం అడుగులు వేసింది. ఈ క్రమంలో డిఎస్‌సీ నోటిఫికేషన్ విడుదలకు అనుమతులిస్తూ ఆదేశాలు జారీ చేశారు. టిడిపి ప్రభుత్వ హాయాంలో మున్సిపల్ శాఖా మంత్రిగా పనిచేసిన పొంగూరు నారాయణ అప్పట్లో ప్రారంభించిన అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేసి ప్రజలకు అందజేస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించారు. మున్సిపల్ శాఖ మంత్రిగా పొంగూరు నారాయణకు కేటాయిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారు. మున్సిపల్ శాఖ మంత్రిగా మరో మారు అవకాశం దక్కడంతో నారాయణ తాను ఎన్నికల సమయంలో జిల్లా ప్రజలకు చేసిన హామీ పూర్తి చేసేందుకు వడివడిగా అడుగులు వేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో వైసిపి ఎంఎల్ఏగా పోటీ చేస్తున్న పిన్నెల్లి రామకృష్ణా పోలింగ్ బూత్‌లోకి వెళ్ళి ఈవిఎంలు పగలగొట్టడం, అడ్డుకున్న టిడిపి ఏజెంట్‌పై దాడికి పాల్పడటం, అధికారులను దూషించడం వంటి చోటు చేసుకున్నాయి. వీటన్నింటిపై ఎన్నికల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ విచారణ చేసి చట్టాన్ని అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఊహించని విధంగా ఆదేశాలు రావడంతో కోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ తీసుకున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముందస్తు బెయిల్ రద్దు చేయడంతో పిన్నెల్లి రామకృష్ణాను అరెస్టు చేసి నగరంలోకి కారాగానికి తరలించాలని జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. జడ్జి ఆదేశాల మేరకు నగరంలోని కేంద్ర కారాగాలనికి పోలీసులు బారీ బంధోబస్తు నడుమ తరలించారు. వైసిపి నాయకుడిని జైలులో పెట్టడంతో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కలిసి ధైర్యం చెప్పారు. అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సైతం కోట్లాధి రూపాయలు ఖర్చు చేసి హెలికాప్టర్‌లో నగరానికి చేరుకొని జైలులోని తమ పార్టీ నాయకుడిని కలిసి పరామర్శించి వెళ్లారు. ఈ సమయంలో పిన్నెల్లికి మాజీ సిఎం ధైర్యం చెప్పి వెళ్లారు. కార్పోరేషన్ కార్యాలయంలో కమిషనర్ సంతకాలను పోర్జరీ చేసి చట్టవిరుద్ధంగా వ్యవహరించిన వైసిపి నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఎస్‌పిని కలిసి ఫిర్యాదు చేయడం నగరంలో సంచలనం రేపుతోంది.



మూగజీవాలని ఆదరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

మూగజీవలను ఆదరించాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కోటేశ్వరరావు అన్నారు. శనివారం నెల్లూరు రైల్వే ఫీడర్స్ రోడ్డులోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జూనో సిస్ డే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువుల నుండి సంక్రమించే వ్యాధుల గురించి చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో అవగాహన పెంచాలన్నారు. కుక్కలు కరిచినప్పుడు వైద్యుని సంప్రదించి దానికి సంబంధించిన ఇంజక్షన్ తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వంతోపాటు మూగజీవుల అభిమానులు ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కుక్కలకు ప్రభుత్వం ఉచితంగా వ్యాక్సిన్ వేస్తుందని ఆయన అన్నారు. పశుపక్షాదులపై హింసను నివారించేందుకు కలెక్టర్ ఆధ్వర్యంలో చట్టాలు చేయడం జరిగిందని వాటి అమలు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వానికి సహకరించాలన్నారు .కుక్కల పరిరక్షణకు కల్లూరు పల్లి లోఒక ఆశ్రమాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ప్రకృతి సమతుల్యం కాపాడేటందుకు పశుపక్షాదులను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. జంతు సంరక్షణకు సంబంధించినజంతు సంరక్షణ సంబంధించిన బ్రోచర్ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా కుక్కలకు వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఖాదర్ వల్లి, డాక్టర్ సోమయ్య, డాక్టర్ భాస్కర్, ఉమాదేవి. డాక్టర్ కృష్ణమూర్తి, చైతన్య కిషోర్, మాల కొండయ్య, జయప్రకాష్, రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.



ఎర్రకట్టలో ప్రజల ఇబ్బందులు

- వర్షం వస్తే మునుగుతున్న నివాసాలు

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 38వ డివిజన్ ఎర్ర కట్టలో స్థానిక ప్రజలు వర్షపు నీరు, మురుగునీరు ముందుకు వెళ్లేందుకు వీలు లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలో ఒక గంట సేపు ఎడతెరిపి లేకుండా వర్షం పడిన ఈ ప్రాంతంలోని నివాసాలు నీటితో నిండిపోతున్నాయి. దాంతో ఎక్కడ నివాసం ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎర్రకట్ట చివర నుంచి మాగుంట లేఔట్ రైల్వే లైన్ వద్ద వర్షపు నీరు ముందుకు వెళ్లేందుకు మార్గం సక్రమంగా లేకపోవడంతో ఈ ఇబ్బంది ఏర్పడుతుంది. వర్షపు నీరు మురుగు నీరు మొత్తం వెనక్కి మళ్ళీ ఎరకట్టలోని నివాసాల వైపుకు మరులుతోంది. తాము పడుతున్న ఇబ్బందులను స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి పలుసార్లు తీసుకువెళ్లిన సమస్య మాత్రం పరిష్కారం కావడంలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎర్రకట్ట ప్రజలు విజ్ఞప్తి మేరకు మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ శనివారం ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. వర్షపు నీరు, మురుగునీరు వెళ్లేందుకు ఆటంకం ఉన్న ప్రాంతాలను ఆమె దగ్గరుండి పరిశీలించారు. నీట మునిగిన అక్కడ స్థానికుల నివాసాలను ప్రత్యక్షంగా చూసి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఎర్రకట్ట నుంచి మాగుంట లేఔట్ మీదుగా వర్షపు నీరు సక్రమంగా వెళ్లాలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పత్రికల్లో వ్యక్తిగతంగా రాయడం తగదు..

- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

తనను రాజకీయంగా ఎదుర్కోనలేక పత్రికల్లో వ్యక్తిగతంగా రాయించడం సరికాదని వైసిపి నాయకులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హితవు పలికారు. శనివారం ఆయన నగరంలోని డైకాస్ రోడ్డులోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయడం, అక్రమ లేఅవుట్లను ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది కాదా అని ఆయన ప్రశ్నించారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వంలో విచ్చలవిడిగా అక్రమ లేఅవుట్లను ప్రోత్సహించారని ఆరోపించారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి అనుచరుడు పొదలకూరు పోలేరమ్మ మాన్యాన్ని ఆక్రమిస్తే స్థానికులు అడ్డుకొని, ఆక్రమణలు తొలగించడం నిజం కాదా అని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం పాలనలో సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు మండలంలో సోమిరెడ్డి మంత్రిగా వెలగబెట్టిన సమయంలో 40 అక్రమ లేఅవుట్లు గుర్తించామని అధికారులు కలెక్టర్‌కి నివేదికలు అందజేశారని గుర్తు చేశారు. అంతేకాకుండా 25 లేఅవుట్లకు ల్యాండ్ కన్వర్షన్ కూడా జరగలేదని గుర్తించారన్నారు. విజిలెన్స్ అధికారులు విచారణ జరిపి 6 కోట్ల 52 లక్షల 36వేల 405 రూపాయలు అక్రమ లేఅవుట్ల యాజమాన్యాల నుండి వసూలు చేయమని మెమో జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అక్రమ లేఅవుట్ల యాజమాన్యాల నుండి 2 కోట్ల రూపాయలు ముడుపులు దండుకొని, సోమిరెడ్డి పంచాయతీ కార్యదర్శులను బెదిరించి, పెనాల్టీ వసూలు చేయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. కష్ణాపట్నం ఏపీ జెన్కో నుండి నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రతినిత్యం బల్కర్లతో ఫ్లై యాష్ తరలిస్తూ, సోమిరెడ్డి బల్కర్ కు నెలకు లక్ష రూపాయల చొప్పున సొమ్ము చేసుకుంటున్నాడని ఆరోపించారు. నుడా అనుమతులున్న లేఅవుట్ యాజమాన్యాలను బెదిరిస్తూ, అక్రమంగా కోట్లాది రూపాయలు సోమిరెడ్డి వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. 'సర్వేపల్లికే నా జీవితం అంకితం" అన్న సోమిరెడ్డి, లేఅవుట్ యాజమాన్యాలకు "సర్వేపల్లి మొత్తం రాసిస్తా.. నాకు ఎంత ఇస్తారన్న" చందంగా, చందాలు దండుకుంటున్నాడంటూ సోమిరెడ్డిపై మాజీ మంత్రి కాకాణి ధ్వజమెత్తారు.



ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



ప్రహరీ కూల్చివేతను పరిశీలిస్తున్న నాయకులు

వైసిపి నేతకు ఎంఎల్‌సి పరామర్శ

ప్రజాశక్తి-కొండాపురం

మండలంలోని ఆదిమూర్తిపురం గ్రామంలో వైసిపి నాయకులు తుమ్మల బాలయ్య ఇంటిపై టిడిపి నేతలు కక్షపూరితంగా దాడి చేసి ఇంటి ప్రహరీ గోడను కూల్చివేసిన ఘటనను వైసిపి జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగా, ఆయన ఆదేశాల మేరకు శనివారం బాధితుడు బాలయ్యను పరామర్శించి.. వారి కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేయాలని వైసిపి జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి సూచించారు. ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి, స్థానిక వైసిపి నాయకులతో కలిసి గోడ కూల్చివేసిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. మేకపాటి రాజగోపాల్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బాధితుడు కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆదిమూర్తిపురంలో బాలయ్య ఇంటి గోడను టిడిపి నేతలు కక్షపూరితంగా కూల్చి వేయడం అన్యాయమని ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు సరికాదన్నారు. ఈ ఘటనపై వైయస్ జగన్మోహన్ రెడ్డి స్పందించి బాధితుడు బాలయ్య కుటుంబానికి అండగా నిలవాలని సూచించారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పంపిన లక్ష రూపాయల చెక్కును బాలయ్య కుటుంబానికి అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అనేకచోట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇళ్లపై దాడులు చేయడం వారిపై అక్రమ కేసులు పెట్టడం లాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం ఉంది కదా అని ఇష్టారాజ్యంగా దౌర్జన్యాలు చేయడం, ఆస్తి నష్టం కలిగించడం లాంటి చర్యలకు దిగడం నియంతృత్వ పోకడలకు నిదర్శనమని విమర్శించారు.

బిఆర్ ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో హౌస్ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని పామూరు రోడ్డులో ఉన్న బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్లో 11వ హౌస్ ఇనాగిరేషన్ ప్రోగ్రామ్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను 4 గ్రూపులుగా విభజించి విద్యార్థులు దోషరహితంగా ఆంగ్లంలో మాట్లాడుటకు ఉపాధ్యాయులను హౌస్ మాస్టర్స్‌గా నియమించారు. దీని ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఇంగ్లీష్ మాట్లాడుటకు, మంచి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఎంతగానో ఉపయో గపడుతుంది. ఈ సందర్భంగా ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల ఛైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను పొందేందుకు ఏకైక సాధనం ఇంగ్లీషు భాష మాత్రమేనని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ జి.బాల భాస్కరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం ఇంగ్లీషులో చక్కగా మాట్లాడుతూ మంచి ఉద్యోగ అవకాశాలు పొందటానికి హౌస్ సిస్టం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, కళాశాల డైరెక్టర్ బి. నరేంద్ర బాబు, డీన్.రామారావు, ప్రిన్సిపాల్స్ మల్లికార్జున, నజీర్, సునీత ఉన్నారు.



ఓవెల్ స్కూల్లో 'మాక్ పోలింగ్'

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు అన్నమయ్య సర్కిల్ ప్రాంతంలో ఉన్న ఓవెల్ ఐసిఒ అండ్ వి-అడ్వాన్స్, 5ఎఫ్, 5 స్కిల్స్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు భారత ఎన్నికలు విధానంపై మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ పాఠశాలలో ఎన్నికల్లో స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్, సిపిఎల్‌ను విద్యార్థులు తమ ఓటుహక్కు ద్వారా ఎన్నుకుంటారు. ఈ కార్యక్రమంలో ఓవెల్ విద్యాసంస్థల చైర్మన్ ఆర్.వేణు, పాఠశాల ప్రిన్సిపాల్ యు.రమణనాయుడు పాల్గొని మాట్లాడుతూ పారదర్శక పాలన కావాలన్నా మంచి నాయకులు పరిపాలించాలన్నా అది మన ఓటుతోనే సాధ్యం. అలాంటి బృహత్తర బాధ్యత గుర్తుచేస్తూ సోషల్ సర్వీస్ నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, పబ్లిక్ స్పీకింగ్ అండ్ స్కిల్స్ ఇంప్రూవ్ చేసుకోవడం గురించి ఓటు హక్కు వినియోగం గురించి క్లుప్తంగా వివరించారు. ఈ ఎన్నికలు సాధారణ ఎన్నికల మాదిరిగానే ఈవిఎంలు సిద్ధం చేసి 1వ తరగతి 10వ తరగతి వరకు అందరికీ ఓటు ఏ విధంగా వేయాలో, ఏ విధంగా ఎన్నుకోవాలో తెలియజేశారు. ఏజెంట్స్‌గా విద్యార్థులు ఎన్నికల సిబ్బందిగా ఉపాధ్యాయులు వ్యవహరించారు. కార్యక్రమంలో సిఇఒ ప్రమీల, జిఎం.మహదేవ్, బాబు, శ్రీనివాసులు, రఫీ, మీనాక్షి, ఇన్‌ఛార్జులు, ఎజిఎంలు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని బ్రాహ్మణపల్లి టోల్‌ప్లాజా సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. మోటార్ బైక్‌పై వెళ్తున్న వ్యక్తి డివైడర్‌ను ఢీకొట్టి అపస్మారక స్థితిలోకి వెళ్లిన వ్యక్తిని ఉదయగిరి వెళ్తున్న నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ మేకపాటి రాజగోపాలరెడ్డి తన కారును ఆపి క్షతగాత్రుడిని వైద్య నిమిత్తం 108 వాహనంలో మర్రిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే వరకు అక్కడే ఉన్నారు. అక్కడ ఉన్న వారు ఈ ఉదంతాన్ని గమనించి మేకపాటి కుటుంబం మానవత్వంలో మహనీయులని కొనియాడారు.



కలెక్టర్‌తో 'ఇంటూరి' భేటి

ప్రజాశక్తి-కందుకూరు

కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఓ.ఆనంద్‌ను ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వర రావు శనివారం మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్‌ఖు పుష్ప గుచ్చం అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని పలు సమసల్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.



జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎంఎల్‌ఎ ఇంటూరి



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-వరికుంటపాడు

వ్యాసరచన పోటీల్లో విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేసినట్లు తెలిపారు. జూనోసిస్ దినోత్సవం సందర్భంగా వరికుంటపాడు పశు వైద్యశాలలో రైతుసేవ కేంద్రాలలో 50 కుక్కలకు ఉచితంగా యాంటి రేబిస్ వ్యాధి టీకాలను వేసినట్లు డాక్టర్ రాఘవేంద్ర శర్మ అన్నారు. అదేవిధంగా పెద్దిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జూనోసిస్ వ్యాధుల, పిచ్చ కుక్కకాటు వాది గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారు ప్రథమ బహుమతి డి.మనోజ్, ద్వితీయ డి.మణిచందన, తృతీయ ఎన్.వైష్ణవి బహుమతులను అందించామన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

ప్రజాశక్తి-ఉదయగిరి

అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ఆత్మకూరు మండలంలోని బట్టేపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో 102వ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బట్టేపాడు పిఎసిఎస్ ఇన్‌ఛార్జి బి.సత్యనారాయణ మాట్లాడుతూ సహకార రంగంలో బట్టేపాడు పిఎసిఎస్ అభివృద్ధి దిశగా వేసేందుకు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పర్సన్ ఇన్‌ఛార్జ్ బి.సత్యనారాయణ, బట్టేపాడు పిఎసిఎస్ సంఘం సిఇఒ సిహెచ్ పద్మారెడ్డి, సంఘం రైతులు పాల్గొన్నారు.

మండలంలోని ఎన్నవాడ కో-ఆపరేటివ్ సొసైటీ 12వ అంతర్జాతీయ సహకార దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పర్సన్ ఇన్‌ఛార్జి ఎన్.మల్లికార్జున (ఎస్‌డిఎల్‌సిఒ) ఆధ్వర్యంలో సొసైటీ సిఇఒ ఐ.సురేష్, సంఘ రైతులు పాల్గొన్నారు.



ప్రమాదరకరంగా వెల్లంటి రోడ్డు

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు రూరల్ మండలంలోని ములుమూడి గ్రామం నుంచి వెల్లంటి వరకు ఉన్న రోడ్డు ప్రమాదకరంగా తయారైంది. వాహనదారులు సైతం రోడ్డుపై ప్రయాణించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనదారులైతే వాహనాలు పంక్చర్లు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మించాలని పలుమార్లు విన్నవించినా పట్టిచుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా నూతన ప్రభుత్వ హయాంలో రోడ్డునిర్మాణం చేపట్టాలని కోరుతున్నట్లు ప్రజలు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

హైవేపై అలంకారప్రాయంగా బస్‌షెల్టర్లు..

- బస్టాండ్లకు దూరంగా బస్‌షెల్టర్లు

- పట్టించుకోని అధికారుల యంత్రాంగం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై ఆత్మకూరు, మర్రిపాడు ప్రాంతాలలో నిర్మించిన బస్ షెల్టర్లు అలంకారప్రాయంగా ప్రయాణికులకు దర్శనమిస్తూ ప్రయాణికులకు ఏమాత్రం అక్కర్లేకుండా నిరుపయోగంగా ఉంటున్నాయి. ఈ సెంటర్ల నిర్మాణాలు బస్టాండ్‌కు దూరంగా ఉన్నందున వాటిని ప్రయాణికులు కోసం నిర్మించారా.. లేక కాంట్రాక్టర్ల పబ్బం గడుపుకోనేందుకు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. కనీసం నలుగురు కూడా పట్టని విధంగా చిన్నవిగా నిర్మించారు. అదికాక వర్షం కురిస్తే వైపుల నుండి వర్షపు జల్లులు లోనికి పడేలా ఉన్నాయి. ప్రయాణికులు బస్సు కోసం వేచి ఉండాల్సిన ఈ బస్సు



బస్టాండ్‌లకు దూరంగా నిర్మించిన బస్‌షెల్టర్

సెంటర్‌ను కనీసం 10మంది కూడా ఉండేలా నిర్మించకపోవడం గమనార్హం. ఇలా ఉంటే ఈ ప్రాంతంలో చూస్తుంటే బస్టాండ్లుగా అందరూ వేచి ఉండే చోట లేదా బస్సులు ఆగే చోట కాకుండా దూరంగా బస్‌షెల్టర్ నిర్మించారు. నెల్లూరుపాలెం వద్ద నాలుగు రోడ్ల కూడలి కాగా అటు బద్వేల్ వైపు అర కిలోమీటర్ దూరంలో నిర్మించారు. నెల్లూరు వైపు కూడా దూరంగా ఏర్పాటు చేశారు. ఆత్మకూరు వింజమూరు వైపు నిర్మించలేదు. హైవేలో మాత్రమే నిర్మించాలని భావిస్తే బస్సులు నిలిపే కూడలిలో కాస్త అటు ఇటు నిర్మించకుండా దూరంగా నిర్మించారు. అక్కడ బస్సులు ఆగిన ప్రయాణికులు లగేజీలతో మళ్లీ సెంటర్ వరకు నడిచి రావాల్సిందే. నాలుగు రోడ్ల కూడలిలో ఒకవైపు దూరంగా రెండోమార్గంలో బస్సు కోసం సెంటర్ వరకు నడవాల్సి ఉంటుంది. గ్రామం గానీ పట్టణంగానీ అయితే చివరన బస్టాండ్ ఉన్న అక్కడ ప్రయాణికులు దిగి ఆటోలోనో ఇతర వాహనాలలోనూ ఆశ్రయిస్తారు. కానీ హైవేపై బస్టాండ్‌ల వద్ద నిర్మిస్తే బాగుండేది. కానీ ఆ విషయాన్ని ఎవరు పట్టించుకోలేదు. కాంట్రాక్టర్లు మాత్రం ఇష్టం వచ్చినచోట నిర్మించారని ప్రయాణికులు సర్వత్రా వ్యాఖ్యానిస్తున్నారు.



బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిబ్బంది

బాబూ జగ్జీవన్‌రామ్ వర్థంతి

ప్రజాశక్తి-సీతారామపురం

భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ వర్థంతి వేడుకలను శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇఒపిఆర్‌డి ఎన్.భార్గవి నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బాబూ జగజ్జీవన్‌రామ్ ఎన్నో ఉన్నత రాజకీయ పదవులు చేపట్టారని, చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చారన్నారు. దళితులకు రాజ్యాధికారం రావాలని పోరాటం చేసిన గొప్ప నాయకుడని, బడుగు బలహీన వర్గాల హక్కుల సాధనకు కృషి చేసిన వ్యక్తి బాబూ జగజ్జీవన్‌రామ్ అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కలివేల బాలస్వామి, సీనియర్ అసిస్టెంట్ ఖలీల్, దళిత నాయకులు ఇజ్రాయిల్, తిరుపాలు, కొండయ్య, రాజేష్ కిరణ్, సహదేవ్, తదితరులు పాల్గొన్నారు.



ఆ రోడ్డుకు మోక్షమెప్పుడో..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలో ములపాడు నుండి ముదివర్తిపాలెం లింక్ రోడ్డులో ప్రయాణించాలంటే వాహనదారులు బెంబేలెత్తి పోతున్నారు. ములపాడు నుండి ముదివర్తిపాలెం రోడ్డు వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర రోడ్డు మొత్తం గుంతల మాయమై వాహనదారులకు నరకయాతనగా మారింది. ముఖ్యంగా ఈ దారిగుండా వరి రైతులు, ఆక్వా రైతులు, రోజువారీ కూలీలు ద్విచక్ర వాహనాలపై వెళుతుంటారు. దాంతో తరచూ ఈ మార్గంలో గుంతలలో పడి వాహనదారులకు దెబ్బలు తగులుతున్నాయి. ముదివర్తిపాలెం, కుడితిపాలెం గ్రామస్తుల ఈ మార్గం గుండానే మండల కేంద్రానికి వస్తుంటారు. కనీసం ఈ ప్రభుత్యంలోనైనా ప్రజా ప్రతనిధులు, ఉన్నతాధికారులు చొరవ తీసుకుని రోడ్డున పునరుద్ధరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

మహిళా రైతులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఇందుకూరుపేట సంఘమిత్ర కార్యాలయంలో ఎపిఎం రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై మహిళా రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు సెక్టార్ ఆత్మ దొరసానమ్మ విచ్చేశారు. ఈ సందర్భంగా మహిళా రైతులకు ప్రొజెక్టర్ స్క్రీన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విషరహిత పంటలను పండించేందుకే ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ఇస్తామన్నారు. వ్యవసాయంలో కెమికల్స్ వాడడం ద్వారా నెలతోపాటు మానవులకు అనారోగ్య సమస్యలు అదికమైతున్నయని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంతో మానవాళికి అనేక ఉపయోగాలు




మాట్లాడుతున్న ఎపిఎం రవిశంకర్‌రెడ్డి

ఉన్నాయని తెలిపారు. ప్రతిఒక్కరూ ప్రకృతి వ్యవసాయంపై మొగ్గుచూపాలని కోరారు. కార్యక్రమంలో ఎపిసిఎన్‌ఎఫ్ డిపిఎం మాలకొండయ్య అడిషనల్ డిపిఎం మునిరత్నం, సిసిలు విఒఎలు, ఎంఎస్ అకౌంటెంట్‌లు పాల్గొన్నారు.

మోటార్ స్టార్టర్లు అపహరణ

ప్రజాశక్తి-మర్రిపాడు

సాగుకు భారీగా పెరిగిన పెట్టుబడులతో రైతులు అవస్థలు పడుతుంటే మరో సమస్య కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. దొంగలు పొలాల్లోనే మోటార్ల స్టార్టర్లు అపహరిస్తున్నారు. దాంతో వాటిని కాపాడుకోవడానికి



పొలాల దగ్గర నిద్రిస్తున్నారు. ఇటీవల రెండురోజుల క్రితం మండల కేంద్రంలో నెల్లూరు - ముంబై జాతీయ రహదారి పక్కన ఉన్న పొలాలలో సోలార్ మోటార్ స్టార్టర్లను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. గతంలో ఇలానే కేబుల్ వైర్లు తీసుకెళ్లడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పొలాలలో అనేక చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లకు ఉండే విడిభాగాలను తీసుకెళ్లారు. ఆందోళన చెందుతున్నారు. రాత్రింబవళ్లు పొలాల దగ్గరే కాపలా ఉంటూ మోటారును స్టార్టర్లను కాపాడుకుంటున్నారు.

త్వరలోనే క్రీడా స్టేడియం నిర్మిస్తా

ప్రజాశక్తి–కావలి:
త్వరలోనే కావలి పట్టణంలో సకల వసతులతో క్రీడా స్టేడియం నిర్మిస్తామని క్రీడా రవాణా శాఖా మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. విజయవాడ నుంచి రాయచోటి కి వెళ్తున్న ఆయన మార్గ మధ్యలో కావలిలో ఆగి, ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆహ్వానం మేరకు కావలి లోని ఎమ్మెల్యే నివాసానికి విచ్చేశారు. ఎమ్మెల్యే నివాసానికి విచ్చేసిన ఆయనకు ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఘన స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి, బొకే అందజేశారు. విచ్చేసిన పార్టీ నాయకులను మంత్రికి పరిచయం చేశారు. అనంతరం కావలి నియోజక వర్గంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకొని వెళ్లారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అభివృద్ధికి తప్పక సహకరి స్తానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం దశాబ్దాల కాలంగా క్రీడాకారులకు నిరూపయోగ గంగా మారిన మినీ క్రీడా మైదానాన్ని ఎమ్మెల్యేతో కలిసి మంత్రి పరిశీలిం చారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతిరోజూ సంక్రాంతి పండుగలా ఉంటుందని తెలిపారు.


మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

కావలిలో మంచి స్టేడియం నిర్మాణానికి సహకారం అంది స్తానని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో తీర్చి దిద్దటం జరుగుతుందని తెలిపారు. డిపిఆర్ ప్రిపేర్ చేయిస్తే స్టేడియం నిర్మాణం చేపడతామన్నారు. గత ప్రభుత్వంలో లాగా ఆడంబరాలకు పోయి వారం రోజుల్లో వందలకోట్ల రూపాయలు వృథాగా ఖర్చు పెట్టడం కాకుండా, ప్రతి పైసాను అభివృద్ధి, సంక్షేమంకు వెచ్చించడం జరుగుతుందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం జులై ఒకటో తేదీన 4000 కోట్ల రూపాయలతో 28 రకాల పెన్షన్లు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని తెలిపారు. అసెంబ్లీలో కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేని వ్యక్తి తెలుగుదేశం ప్రభుత్వంపై ఆవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఎవరికీ దక్కని గౌరవం ఆంధ్రప్రదేశ్లో, కూటమికి దక్కిందని తెలిపారు. తన కేసుల మాఫీ కోసం, లాభాల కోసం జగన్ ఢిల్లీకి వెళ్లేవాడని, చంద్రబాబు నాయుడు మాత్రం కేంద్రంతో పోట్లాడి నిధులు తీసుకువస్తునా ్నరన్నారు. ఈ ఐదేళ్లపాటు కూటమి ప్రభుత్వం నిధులు సాధిస్తూనే ఉంటుం దని తెలిపారు.కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కావలికి త్వరలోనే మంచి రోజులు రానున్నాయని తెలిపారు. యువతీ యువకులకు ఈరోజు పండుగ రోజు అని తెలిపారు. క్రీడా, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి కావలికి విచ్చేయటం స్టేడియం సందర్శిం చడం శుభపరిణామం! అని తెలిపారు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో అన్ని శుభశకునాలే అని అన్నారు. మంత్రి డిపిఆర్ తయారు చేయమనడం హర్ష ణీయమని, క్రీడాకారులతో మాట్లాడి ఏయే ట్రాక్ లు అవసరమో తెలుసుకొని డిపిఆర్ ప్రిపేర్ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, తటవర్తి వాసు, పి.డి. ప్రసాదరెడ్డి, ఆర్.టి.సి. డిపో మేనేజర్ శ్రీనివాసులు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆక్రమణ చెరనుంచి పంట కాలువకు విముక్తి

ప్రజాశక్తి-కావలి
రైతుల వినతి మేరకు ఎమ్మెల్యే కావ్య క్రిష్ణా రెడ్డి చేపట్టిన పంటకాలువల ప్రక్షాళనతో గంగమ్మ రహదారులు కొత్తరూపు సంతరించుకుంటున్నాయి.కావలి పెద్ద చెరువు వద్దనుంచి సాగు, వరద నీరు తీసుకెళ్లే అడ్డకాలువను రియల్ ఎస్టేట్ దారులు ఆక్రమించారు. ఎంఎల్ఎ కావ్య కృష్ణా రెడ్డి ఆదేశాలతో ఆక్రమణలు తొలగింపు, పూడిక తీత పనులను యుద్ధప్రాతిపదికన ఇరిగేషన్ అధికారులు చేపట్టి, ఆక్రమణలు తొలగించి, పూడిక తీశారు. ఆ తర్వాత తుమ్మలపెంట రోడ్ సమీపంలో లేఅవుట్ ల మధ్య అడ్డకాలువ సరికొత్త రూపు సంతరిం చుకుంది.ఈ ఏడాదికి ఇక తమకు వరద భయం ఉండదని సంతోషం వ్యక్తం చేస్తున్న రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రికార్డుల్లోని మేర పూర్తి స్థాయిలో ప్రధాన, ఉప కాలువలు మొత్తంగా తవ్వించి రియల్టర్లు, ఆక్రమణ దారులు మళ్లీ దరిచేరకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఊరుకోం

ప్రజాశక్తి-కావలి.:
ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే సహించేది లేదని, అక్రమణలకు గురైన అన్ని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. పట్టణంలోని కలుగోళమ్మ గుడి సమీపంలో వరవ కాలువ పూడికతీత పనులను ప్రారంభించిన అనంతరం .. స్థానిక వార్డు నాయకులు ఆయన కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలుగోళశాంభవి గుడి వద్ద నుండి పాపిరెడ్డి చెరువు వరకు గల ఈ వరవ కాలువ పూడిక తీత పనులను ఈరోజు ప్రారంభించామన్నారు. ఈ పనుల వలన ముంపునకు గురయ్యే ప్రమాదం తప్పుతుందన్నారు.. అన్ని ప్రభుత్వ పంట కాలువల పూడికతీత పనులు చేపట్టి ఉన్నామన్నారు.త్వరలో అన్నింటిని పూర్తి చేస్తామని తెలిపారు.. ప్రజలు తెలుపుతున్న వివిధ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తు న్నామని, రెండు జెసిబిలను ఉపయోగించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగిస్తూ ఉన్నామన్నారు. కంప చెట్లు లేని సువిశాలమైన రోడ్లుగా మారుస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిధులు దుర్వినియోగం అయ్యాయని, ప్రగతి పదేళ్ల వెనక్కు వెళ్లిందని తెలిపారు. ఇందిరమ్మ కాలనీ లో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని, వాటిపై విచారణ చేపట్టడం జరుగుతుం దన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పురపాలక శాఖ మంత్రి నారాయణ సహకారంతో కావలికి రూ.10 కోట్లతో రోడ్లు, డ్రెయిన్లకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. కావలిని అభివృద్ధి చేయడానికి అధికారులు ముందుకు వస్తున్నారని, అవినీతి రహిత పాలనకు ముందుకు వస్తున్నారని తెలిపారు.. ఎమ్మెల్యే గా గెలిచి 32 రోజులు అయిందని తెలిపారు. నెల రోజులుగా త్వరితగతిన పూర్తయ్యే పనులను ముందుగా ప్రారంభిస్తు న్నామని తెలిపారు. సమస్యలు తెలుపుకునే ందుకు వచ్చే వారి కోసం మా కార్యాలయంలో ఒక సెల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. కావలి ప్రజల మనోభావాలకు అనుగుణంగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో కావలి ఆర్డిఒ వికే శీనా నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబు రావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, మలిశెట్టి విజయలక్ష్మి, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ కావ్యకృష్ణారెడ్డి

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూర
ు:మొక్కలు నాటి మానవ మనుగడను కాపాడాలని ఎంఇఒ డి. జయరామ నాయుడు సూచించారు. మండలం లోని సౌత్ ఆములూరు ప్రాథమి కోన్నత పాఠశాలలో శనివారం వనమహో త్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఇఒ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనమహోత్సవ కార్య క్రమం ప్రతి సంవత్సరం జూలై మొదటి వారంలో జరుగు తుందని తెలిపారు. సౌత్ ఆములూరు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు నిర్వహించిన ఈ మొక్కలు నాటే కార్య క్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషం గా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం పంచాయతీ సెక్రటరీ సిహెచ్. విజయదుర్గ మా ట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మొక్కలు నాటడం, ప ర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ ను నివారించడం వంటి కా ర్యక్రమాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠ శాలలో వన సంరక్షణపై అవగాహన కార్యక్ర మాలు ఏర్పాటు చేయడం హర్షదాయకమని విజయదుర్గ చెప్పారు. హెచ్.ఎం అహ్మద్ బాషా మాట్లాడుతూ పాఠశాల లో మొక్కలు నాటేందుకు మొక్కలు అందజేసిన ఎంఇఒ జయరామ నాయుడు, పూల కుండీలు, మొక్కలు అందజేసిన నెల్లూరు జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ షేక్ గౌస్, పా ఠశాల ఉపాధ్యాయులను అహ్మద్ బాషా ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఆర్.స్వాతి, వైస్ చైర్మన్ వి. గిరిజకుమారి, విద్యార్థులు అందరూ కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే. వసంతలక్ష్మి, కె.విద్యుల్లత, బి. కృష్ణవేణి, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న దృశ్యం


పనులు జరుగుతున్న దృశ్యం

కాలువ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి
: కావలి మానస థియేటర్ సెంటర్లో కావలి ఎంఎల్ఎ కావ్యకృష్ణారెడ్డి వరవ కాలువ పనులకు శనివారం ప్రారంభోత్సవం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఈ వరవ కాలువ పూడిపోయి ఉంది. పట్టణ ప్రజల అభ్యర్థనల మేరకు ఈ పనులను ప్రారంభించాల్సిందిగా కష్ణా రెడ్డి మున్సిపల్, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మలిశెట్టి విజయలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, శ్రీకాంత్, టీడీపీ పట్టణాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, కావలి ఆర్డిఒ శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, టీడీపీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

నేడు బామా సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ

ప్రజాశక్తి-కావలి బాలసుబ్రమణ్యం ఆర్ట్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ (బామా) వ్యవస్థాపక కార్యదర్శి, కావలిలో కళాకారులకు, సేవాభిలా షులకు అండగా నిలిచి, విభిన్న కళాకారులను కావలికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి లేబాకుల సుధాకరరెడ్డి సంస్మరణ సభ ఆదివారం జరుగుతుందని బామా అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. సాయంత్రం 6 గంటలకు సబ్ కోర్టు వెనుక ఉన్న ది హోల్ సేల్ కట్ పీసెస్ క్లాత్ మార్చంట్స్ అసోసియేషన్ కల్యాణమండపంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి సుధాకర రెడ్డి తో పరిచయం ఉన్నవారు, వారు నిర్వహించే కార్యక్రమాలకు వచ్చేవారు ఈ సంస్మరణ సభలో పాల్గొని, వారికి నివాళులర్పించాలని పిలుపునిచ్చారు.

భోజన ప్యాకెట్లు అందజేత

ప్రజాశక్తి-కావలి
:కావలి పట్టణ నివాసి, కావలి రూరల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ చలంచర్ల. సుధాకర్(గోవిందు) కుమారుడైన చలంచర్ల. వెంకట శ్రీనివాస్ (బి.టెక్)జన్మదినం సందర్భంగా శనివారం కావలి పట్టణ విష్ణాలయం వద్ద లక్ష పూలకుంకుమార్చనలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి నిరుపేదలకు భోజనం పాకెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనీబాషా, లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి, పద్మావతి తదితరులు సేవలందించారు.


భోజన ప్యాకెట్లు అందజేస్తున్న దాత

కోవూరులో పారిశుధ్య లోపం

ప్రజాశక్తి-కోవూరు
పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. కోవూరు బజారు సెంటర్లో చెత్తపేరుకుపోయి ఉంది. అదే విధంగా చేపల మార్కెట్ వద్ద కూడా దుర్వాసన వెదజల్లుతుంది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో కాలువల పూడిక, చెత్తను తొలగించడంలేదు. ఇకనైనా సంబంధిత అధికారులు పారిశుధ్య మెరుగునకు కృషిచేయాలని ఆయా ప్రాంతాల వాసులు కోరుతున్నారు.

ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - నెల్లూరు : సఫాయి కర్మచారీల జీవన స్థితి గతులను మెరుగుపరచడంతోపాటు, వారి ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత నివ్వాలని సఫాయి కర్మచారి జాతీయ కమీషన్ సభ్యులు డాక్టర్ పి పి వావ పేర్కొన్నారు. శనివారం నగరంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, ఇతర జిల్లా అధికారులతో సఫాయి కర్మచారుల అభివద్ధికి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యులు డాక్టర్ పి పి వావ సమీక్షించారు. నగర పాలక సంస్థ పరిధిలో పలు విభాగాల్లో పనిచేస్తున్న సఫాయి కార్మికులు, వారి సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ వివరించారు. సఫాయి కర్మచారి జాతీయ కమీషన్ సభ్యులు డాక్టర్ పి పి వావ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం పాటుపడే సఫాయి కర్మచారుల ఆర్థిక పురోభివద్ధికి అందరం కలిసి కషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలలో సఫాయి కర్మచారులకు ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలన్నారు. వారి ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి హెల్త్ కార్డుల మంజూరు, హెల్త్ ఇన్సూరెన్స్ పథకాలు అమలు చేయడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య పనులు చేస్తూ ప్రమాదవశాత్తు మరణిస్తే బాధితులకు పరిహారాన్ని రూ.10 లక్షల నుంచి 30 లక్షల వరకు చెల్లించాలన్నారు. బ్యాంకులు రుణాల మంజూరులో సెక్యూరిటీ కోసం సఫాయి కర్మచారులను ఒత్తిడి చేయరాదన్నారు. కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ సఫాయి కర్మచారుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలు నెల్లూరు నగరంలో సక్రమంగా అమలు జరుగు తున్నా యన్నారు. జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, ఇన్చార్జి డిఆర్ఓ పద్మావతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వావ

డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు

డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్థంతి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నన్నే సాహెబ్. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలు వేసే ఆయన కు నివాళులర్పించారు.మాతంగి కష్ణ మాట్లాడుతూ.. భారతదేశంలోనే అతి చిన్న వయసులో పార్లమెంటు సభ్యులుగా ఎన్నికై 50 సంవత్సరలుగా పార్లమెంట్ సభ్యులగా పని చేసి ప్రపంచం రికార్డ్ ని నెలకొలిపిన వ్యక్తి గా చరిత్ర సష్టించారు.ఆనాడు కేంద్ర మంత్రిగా బాధ్యత స్వీకరించిన తర్వాత అనేక కేంద్ర మంత్రి పదవులు, వ్యవసాయం, రేల్యే, రక్షణ, రవాణా, ఫుడ్, మంత్రివర్యులు గా అధిష్టించి భారతదేశ ఉప ప్రధానిగా పనిచేసే అవకాశం ఆ రోజు కలిగిందని ఆనాడు కేంద్రమంత్రిగా పనిచేస్తున్నప్పుడు అనేక విప్లవాత్మమైన మార్పులు గుర్తు చేసుకోవాలి భారత రాజ్యాంగం రిజర్వేషన్లు కల్పించిందో ఆ రిజర్వేషన్ని అమలు చేయడంలో ఎంతో జాగ్రత్తలు తీసుకొని నేటి వరకు కూడాను అమలు అయ్యేటట్టు చేసిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ గారు. అటువంటి వ్యక్తికి మనము ఘన నివాళులు అర్పించడం మన బాధ్యత అని అన్నారు.కార్యక్రమంలో మస్తానయ్య నందిపాటి ఇజ్రాయిల్ రమేష్ శ్రీనివాసులు శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



ఒక ఊరి ధీనకథ.. 18 ఏళ్ల వ్యధ..!


18 ఏళ్ల కిందట రైతుల నుండి రిలయన్స్ తీసుకున్న 2700 ఎకరాల్లో పిచ్చి మొక్కలు పెరగొతున్న దృశ్యం

ఆ గ్రామానిది వెయ్యి సంవత్సరాల చరిత్ర..పచ్చని పొలాలు.. పాడి ఆవులు..ధాన్యం సిరులతో కళకళలాడింది..బిట్రిష్ కాలం నుంచి ఆ ఊరికి ప్రత్యేకమైన స్థానం కలిగింది..1996లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆ ఊరంత సంబరపడిపోయింది..తమ ప్రాంతం అభివృద్ధి చెందడంతోపాటు, బిడ్డలకు మంచి భవిష్యత్తు వస్తుందని ఆశపడ్డారు.. ఇప్పుడు ఆ గ్రామంలో ఎటూ చూసిన ధీన కథలే..ఓ వైపు కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం, మరో వైపు రిలయన్స్ సంస్థ భూములను బలవంతగా లాకున్నాయి. ఆరు వేల మంది జనాభా ఉన్న ఆ గ్రామంలో ఒకప్పుడు 2800 ఎకరాలు రెండు కార్లు పండే మాగాణి ఉండేది. ప్రస్తుతం 70 ఎకరాలు భూమి రైతులు చేతుల్లో ఉంది. 18 సంవత్సరాల నుంచి దు:ఖంలోఉన్న ఆ గ్రామమే ముత్తుకూరు మండలం కృష్ణపట్నం..

- ◆2,700 ఎకరాలు పంట భూమి లాగేసుకున్నారు
- ◆6 వేల జనభాకు 70 ఎకరాలే
- ◆అప్పుడు అన్నంపెట్టిన భూమి, ఇప్పుడు బీడు
- ◆నాడు ఎకరా రూ.7.70 లక్షలు..
- ◆.నేడు ఎకరా రూ.70 లక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ముత్తుకూరు మండల కేంద్రానికి సమీప గ్రామం కృష్ణపట్నం.. సముద్ర తీరంలో బ్రిటిష్ కాలంలో పోర్టు ఉండడంతో ఈ గ్రామానికి మంచి పేరు వచ్చింది. 1996లో ఇక్కడ పోర్టును అభివృద్ధి చేయడానికి ఏర్పాట్లు చేశారు. ఆసియాలో అతిపెద్ద పోర్టు నిర్మాణం, 42 బెర్త్‌లు కావడంతో అందరి దృష్టి ఇక్కడ పడింది. 2004 నుంచి కృష్ణపట్నం పోర్టు వేగంగా అభివృద్ధి చెందింది. పోర్టు ఆధారంగా 33 వేల మెగా వాల్ట్ ధర్మల్ విద్యుత్ ప్లాంట్స్ నిర్మాణానికి బడా వ్యాపార వేత్తలు ముందుకొచ్చారు. వేలాది కోట్ల పెట్టుబడులు పెట్టి ఈ ప్రాంతంలో వేలాది మందికి ఉద్యోగం, ఉపాధి కల్పిస్తామనే హామీతో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున భూములు కేటాయించింది. ముత్తుకూరు, చిల్లకూరు, టిపి గూడూరు, వెంకటాచలం ప్రాంతాల్లో సుమారు 30 వేల ఎకరాలు ఇచ్చే ఏర్పాట్లు చేశారు. పోర్టుకు అతీ సమీపంలో కేవలం మూడు ఐదు కిలో మీటర్ల దూరంలో కృష్ణపట్నం గ్రామంపై అంబానీ కన్ను పడింది. రూ.20 వేల కోట్లు పెట్టుబడితో 4వేల మెగావాల్ట్ ధర్మల్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ముందుకొచ్చారు. కృష్ణపట్నం గ్రామంలోని భూములు ఇవ్వాలని కోరితే తొలుత రైతులు తిరస్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో బలవంతంగా భూములు లాక్కుంది. సుమారు 2,700 ఎకరాల భూములను రైతుల నుంచి తీసుకున్నారు. తొలుత ఎకరా రూ.3.5 లక్షలు మాత్రమే పరిహారం ఇస్తామని చెప్పారు. రైతులు, టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహర్‌రెడ్డి ఆందోళనతో అప్పటి కలెక్టర్ ఎం. రవిచంద్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఎకరా రూ.7.70 లక్షలు చెల్లించారు. ప్రభుత్వం ఒత్తిడి చేయడం,. పరిశ్రమ వస్తే తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, బిడ్డలకు మంచి ఉద్యోగం, ఉపాధి దొరుకుతుందని సిరులుపండే పొలాలను రిలయన్స్ అధినేతకు అప్పగించారు. ఇప్పటికి 18 సంవత్సరాలు గడిచింది. ఇప్పటికీ అక్కడ అతిగతి లేదు. పిచ్చి మొక్కలతో పొలాలు బీళ్లుగా ఉన్నాయి...



కృష్ణాపట్నం రైతులకు ఎక్కిరిస్తున్న రిలయన్స్ ఫవర్ ప్రాజెక్టు బోర్డు

గ్రామంలో ఎటూ చూసిన ధీన గాథలే..!

కృష్ణపట్నం పోర్టు జిల్లాలో పెద్ద పంచాయతీ. గ్రామంలో ఒకప్పుడు 2,800 ఎకరాల మాగాణి, మరో 2700 ఎకరాలు సవక చెట్లు సాగుచేసేవారు. 2006 రిలయన్స్ అధినేత అంబానీ కోస్టల్ ఆంధ్ర ఫవర్ లిమిటెడ్ (రిలయన్స్ ఫవర్ కంపెనీ) పేరుతో ధర్మల్ ప్రాజెక్టు పెట్టడానికి రావడంతో రైతులు భూములిచ్చారు. ఎకరానికి ఐదు పుట్లు, రెండు కార్లు పంట పండే పరిస్థితులుండేవి. ప్రభుత్వం, కంపెనీ ఒత్తిడితో 2,700 ఎకరాలు అందజేశారు. అప్పటి నుంచి ఆ భూమి ఖాళీగానే ఉంది. రైతులకు ఎకరానికి రూ.7.70 లక్షలు పరిహారం ఇచ్చారు. రిలయన్స్ అక్కడ ఏలాంటి పరిశ్రమా పెట్టలేదు. భూమికి ప్రహరీ కట్టుకొని వాచ్‌మెన్‌ను పెట్టి 18 సంవత్సరాల నుంచి కాలం గడుపుతోంది. ప్రతేడాది ఎకరానికి ఐదు పుట్లు,రెండు కార్లు చొప్పున 27 వేల పుట్లు దిగుబడి వచ్చేది. ఏడాదికి సుమారు 30 కోట్లు విలువైన ధాన్యం ఉత్పత్తి జరిగేది. 18 సంవత్సరాల నుంచి సుమారు రూ.630 కోట్లు విలువైన వరి ఉత్పత్తులు నిలిచిపోయాయి. కృష్ణపట్నం రైతులు భారీగా నష్టపోయారు. తమ భూములకు కేవలం ఎకరాని రూ. 7.70 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు గ్రామంలో పండించడానికి పొలం లేక, చేయడానికి పనులు లేక ఇబ్బందులు పడు తున్నారు. పోర్టులో చిన్న చిన్న ఉద్యోగాలతో కాలం గడుతున్నారు. అనేక మంది ఇతర ప్రాంతాలకు వెళ్లి ఏదొక పని చేసుకొని జీవిస్తున్నారు. కళ్లముందు తమ భ వాములు బీడుగా ఉండడాన్ని జీర్ణించు కోలేకపోతున్నారు. ప్రభుత్వం తమ భూముల తమకు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.


వెంకటసుబ్బయ్య , కృష్ణాపట్నం